
హైదరాబాద్ వార్త



# చిన్నాచితకా రోగానికి యాంటీ బయాటిక్స్

**దీని వాడకంవల్ల నిజంగా జబ్బు నివారణకు మందులు పనిచేయవు : నిపుణులు**




హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త : తుమ్మినా దగ్గినా నీరసమున్నా ఆయాసమున్నా వొళ్ళు నొప్పులు వైరల్ జ్వరం ఏదైనా ఒక్కటే మందు.. యాంటీబయాటిక్. ఇలా చిన్నాచితకా రోగానికి యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడటం చాలామందికి అలవాటై పోతుంది. చివరి అస్త్రంగా వాడాల్సిన వాటిని తొలిదశలోనే వాడేస్తున్నారు. వైద్యులు సూచించక పోయినా కొందరు సొంతంగా వాడుతున్నారు. ఇది ఆందోళన కలిగించే అంశమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా ఇష్టారాజ్యంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల నిజంగా అవసరమైనప్పుడు వాడినా అవి పనిచేయని పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంటే అప్పటికే మనుషుల్లో వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ క్రిములకు యాంటీబయాటిక్స్‌ను తట్టుకునే శక్తి (యాంటీబయాటిక్స్ రెసిస్టెన్స్) వచ్చి ఉంటుందన్న మాట. వ్యవసాయ పంటలకు విచ్చలవిడిగా పురుగుమందులను (యాంటిబయాటిక్స్) చల్లుతున్నారు. అధిక పాల ఉత్పత్తి కోసం పాడి పశువులకు ఇంజెక్షన్‌లు (యాంటీబయాటిక్స్) ఇస్తున్నారు. ఈ విధమైన ఆహారం, పాలు తీసుకోవడం ద్వారా అప్పటికే మానవ శరీరంలో అధిక శాతం యాంటీబయాటిక్స్ ఉంటున్నాయని అధ్యయనాలు స్పష్టం చేస్తుండటం గమనార్హం. దేశంలో 2019లో 85 రకాలకు సంబంధించిన 280 కోట్ల యాంటీబయాటిక్స్ ప్యాక్‌లు అమ్ముడుపోయినట్లు లాన్సెట్ జర్నల్ తెలిపింది. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, బోస్టన్ యూనివర్సిటీ ఆఫ్ పబ్లిక్ హెల్త్ యాంటయబాటిక్స్‌పై చేసిన అధ్యయనం ఇటీవల లాన్సెట్‌లో ప్రచురిత మైంది. ఇందులో 28 యాంటీబయాటిక్స్‌ను అత్యవసర మందుల జాబితా లో పెట్టారు. మిగితావి సాధారణ జాబితాలో ఉన్నాయి. కేంద్ర ఔషధ నాణ్యత నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీవో) అనుమతి ఇచ్చిన యాంటీబయా టిక్స్ కేవలం 19 శాతమే కాగా మిగిలిన 81 శాతం రాష్ట్రాల ఔషధ నియంత్రణ సంస్థల పరిధిలో అమ్ముతున్నారు. వాస్తవానికి దేశంలోని చాలా కాంబినేషన్ యాంటీబయాటిక్స్‌ను వాడొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. రెండు మూడురకాలకు చెందిన యాంటీబయాటిక్స్‌ను కలిపి (కాంబినేషన్) వాడటం సరైందికాదని పేర్కొంది. కాంబినేషన్ మందులను కుష్టు, క్షయ వంటి వ్యాధులకు వాడాలి కానీ మన వద్ద చిన్న చిన్న రోగాలకు కూడా కాంబినేషన్ ఔషధాలు వాడుతున్నారు. ఒకటి అవసరమైనచోట రెండు వాడటం వల్ల కూడా ఆ మందు పనిచేయని పరిస్థితి వస్తుంది. అయినా కంపెనీలు ఇష్టమొచ్చి నట్లుగా మార్కెటింగ్ చేసుకుంటు న్నాయి. ఔషధ నియంత్రణలో ఉన్న లోపాలను ఆధారం చేసుకొని దందా నిర్వహిస్తున్నాయి. అమ్ముడవుతున్న యాంటీబయాటిక్స్‌లో 90 శాతం ప్రైవేటు ఆసుపత్రులు, ప్రాక్టీషనర్‌లు రాస్తున్నవేనని అధ్యయనం తేల్చి చెప్పింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా అధ్యయనం ప్రకారం మన దేశంలో మాంసం, పాలు, పాల పదార్థాలు, గుడ్లు, వివిధ రకాల పంటల (ఆహార పదార్థాలు) వినియోగం ద్వారా 80 శాతం యాంటీబయాటిక్స్ మానవ శరీరంలోకి వెళ్తున్నాయని తేల్చింది. చర్మానికి సంబంధించిన ఇన్ఫెక్షన్‌లు బ్లడ్ ఇన్ఫెక్షన్‌లుగా మారితే అక్కడున్న పెన్సిలిన్‌కు సంబంధించిన యాంటీబయాటిక్‌కు లొంగని పరిస్థితులు 65 శాతం ఉంటున్నట్లు తెలిపింది. దీంతో డోసు ఎక్కువున్న యాంటీబయాటిక్స్ వాడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతు న్నాయి. అలాగే ఉదర ఇన్ఫెక్షన్ బ్లడ్ ఇన్ఫెక్షన్‌గా మారితే 85శాతం ఉంటున్నట్లు పేర్కొంది. యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడటానికి ఇన్ఫెక్షన్‌లే ప్రధాన కారణం. ఇప్పటికే 54శాతం ఇళ్ళల్లో శుచీశుభ్రత పాటించడం లేదు. సబ్బుతో చేతిని కడుక్కోలేని స్థితి ఉన్న ఇళ్ళు 32 శాతం ఉన్నాయి. నీటివసతి లేని ఆసుపత్రులు 6శాతం ఉన్నాయి. పారిశుద్ధ్యం సరిగా పాటించని ఆసుపత్రులు 22శాతం ఉన్నాయి. వ్యర్థాలను సరిగా నిర్వీర్యం చేయని ఆసుపత్రులు 27 శాతం ఉన్నాయి. ఇలాంటి కారణాల వల్ల ఇన్ఫెక్షన్‌లు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. యాంటీబయాటిక్స్ వాడకాన్ని తగ్గించేలా, ఇన్ఫెక్షన్ రాకుండా చూసేలా ప్రపంచవ్యాప్తంగా 90 రకాల వ్యాక్సిన్‌ల తయారీ వివిధ దశల్లో ఉందని ప్రభుత్వ క్రిటికల్ కేర్ విభాగం డాక్టర్‌లు తెలిపారు. చాలా రకాల యాంటీబయాటిక్స్‌కు లొంగని, మొండి ఇన్ఫెక్షన్‌కు కారణమైన బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లు రాకుండా నిరోధించేందుకు ఈ వ్యాక్సిన్‌లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్నాయని వైద్యులు తెలిపారు.

# పాతనగరంలో భారత్ జోడో యాత్ర

**అడుగడుగునా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన నాయకులు**

**పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.. ఉత్సాహాంగా రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర**



జనసంద్రంగా మారిన రహదారులు

చార్మినార్ వద్ద భారత్ జోడో యాత్రలో పాల్గొన్న ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ ఎంపి హానుమంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్, రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ తదితరులు

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర నగరంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. చారిత్రిక భాగ్యనగరంలో అడుగులు వేస్తూ.. ఎదురుగా వచ్చే ప్రజలకు అభివాదం చేస్తూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను ఉత్సాహంగా కొనసాగించారు. దారి పొడవునా రోడ్డు పక్కన రాహుల్‌ను చూసేందుకు ప్రజలు ఎదురుచూస్తూ కనిపించారు.**



చార్మినార్, నవంబరు 1 ప్రభాతవార్త : ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పాతనగరంలో మంగళవారం నిర్వహించిన భారత్ జోడో యాత్ర ఉత్సాహంగా కొనసాగింది. పాతబస్తీతో పాటు జంట నగరాలలో జరిగిన భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. చార్మినార్ పరిసర ప్రాంతాలలో జనం కిక్కిరిసిపోయారు. రాహుల్ గాంధీ జిందాబాద్ అంటూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేయడంతో చార్మినార్ పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. చార్మినార్ నుండి మదీనా వరకు ఉన్న రహదారులలో ప్రజలు రాహుల్ గాంధీని తిలకించడానికి వచ్చారు. గగన్‌పహాడ్, ఆరాంఘర్, హసన్‌నగర్ మీదుగా భారత్ జోడో యాత్ర మంగళవారం ఉదయం 9 గంటల కు తాడ్‌బన్‌కు చేరుకుంది. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ తాడ్‌బన్‌లోని లేజెండ్ ఫంక్షన్ హాల్‌లో విరామం తీసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు లేజెండ్ ఫంక్షన్ హాల్ నుంచి రాహుల్ గాంధీ బయలు దేరి పురానాపూల్‌కు చేరుకున్నారు. పురానాపూల్ వద్ద కాంగ్రెస్ వర్కింగ్ ప్రసి డెంట్ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి స్వా గతం పలికారు. అనంతరం రాహుల్ గాం ధీ పురానాపూల్ నుంచి హుస్సేనిఆలం, కోకాకితట్టి, మూసాబౌలి, చౌక్, లాడ్‌బజార్ మీదుగా చార్మినార్ వరకు భారత్ జోడో యాత్ర 4.40 నిమిషాలకు చేరుకుంది. చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక సమితి అధ్యక్షులు జి.నిరంజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. సద్భావన స్థూపం వద్ద ఆయన పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ప్రధాక కార్యదర్శులు దిగ్విజయ్ సింగ్, జయరామ్ రమేష్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎంపి ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ ఎంపిలు వి.హనుమం తరా వు, అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రులు ఎం.శశిధర్ రెడ్డి, మహ్మా ద్ షబ్బీర్ అలీ, మధ్యప్రదేశ్ పిసిసి అధ్యక్షులు అర్జున్ యాదవ్, ప్రచార కమిటీ కన్వీనర్ మధు యాష్కీగౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, టిపిసిసి కార్యదర్శులు జి.కన్న య్య లాల్, కె.ప్రభాకర్‌రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక సమితి అధ్యక్షులు జి.ని రంజన్, కాంగ్రెస్ నాయకులు రాహుల్, ఎస్.పి.క్రాంతి కుమార్, కె.వెంక టేష్, పర్వతాల రాజేందర్, రాజుయా దవ్‌తో పాటు పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పొల్గొన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ గుల్జార్‌హౌస్, మదీనా, అఫ్జల్‌గంజ్, నయాపూల్ వరకు మీదుగా భారత్‌జోడో యాత్ర నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. రాహుల్‌గాంధీ పాతనగరానికి విచ్చేసిన సందర్భంగా దక్షిణమండలం పోలీసులు తాడ్‌బన్, బహుదూర్‌పురా, పురానాపూల్, చార్మినార్, మదీనా ప్రాంతాలలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.



మహిళలతో రాహుల్ కరచాలనం, ప్రజలకు అభివాదం తెలుపుతున్న రాహుల్‌గాంధీ



**పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు**

**గోషామహల్..** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ జోడా యాత్రకు పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. పాతనగరం నుంచి అఫ్జల్‌గంజ్ మీదుగా సిద్దింబర్‌బజార్, ఉస్మాన్‌గంజ్, ఎంజెమార్కెట్ చౌరస్తా, ఎగ్జిబిషన్ రహదారి, గాంధీభవన్ మీదుగా నాంపల్లి నుంచి నెక్లెస్‌రోడ్డుకు చేరుకుంది. రాహుల్ గాంధీ జోడో యాత్రకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా భారీ పోలీసు బలగాలను మోహరింప చేశారు. సాయంత్రం 5గంటల 30 నిమిషాలకు గాంధీభవన్ వరకు చేరుకుంది. జోడోయాత్రలో రహదారులపై ఇరువైపులా కాంగ్రెస్ నాయకులు పోటాపోటిగా భారీ కటౌట్లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈస్ట్‌జోన్, సెంట్రల్‌జోన్ డిసిపితో పాటు ట్రాఫిక్‌డిసిపిలు, సిఐలు, పోలీసు బలగాలు మోహరింపచేశారు. రాహుల్‌గాంధీ ముందు వరుసలోటిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అతివేగంతో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం




మృతిచెందిన మాషక్, సాయినిఖిల్ (పాతచిత్రాలు)

పేట్‌బషీరాబాద్, నవంబర్ 1 ప్రభాతవార్త: ద్విచక్రవాహనాన్ని వేగంగా నడుపుతూ రోడ్డు పక్కన ఉన్న ఐరన్ పిల్లర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. మాషక్(19) సెయింట్ మార్టిన్ కళాశాలలో ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం మాషక్(19), సాయితేజ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న సాయి నిఖిల్(20) ఇద్దరు టిఎస్08హెచ్ఎం6780 నెంబర్ ప్లేట్‌తో ఉన్న ఆర్15 ద్విచక్రవాహనంపై మేడ్చల్ నుంచి కొంపల్లి వైపు ఎన్‌హెచ్44 జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్నారు. కొంత సమయం తరువాత కొంపల్లి బ్రిడ్జి సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఐరన్ పిల్లర్‌ను ఢీకొట్టడంతో వాహనంపై నుంచి కిందపడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసు కొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## అభివృద్ధిలో ఆదర్శవంతంగా అంబర్‌పేట

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



గోల్నాకలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లోగా అంబర్‌పేటను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని నింబోలిఅడ్డ, కాశీ బస్తీలో 7లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఎక్కడ సమస్యలు నెలకొన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కాశీబస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్ వేసిన అనంతరం రోడ్డును కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్, జిహెచ్ఎంసి ఇఇ శంకర్, డిఇ సుధాకర్, వర్క్ ఇన్స్‌పెక్టర్ మనోహర్, వాటర్ వర్క్స్ డిజిఎం సన్యాసిరావు, ఏఈ భావన, ఎస్ఎఫ్ఐ సంపత్ పాల్గొన్నారు.

**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు**

చిక్కడపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని లెక్కచేయడం లేదని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్.పద్మ, బీటీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.హన్మేష్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి వి.ప్రవీణ్ తెలిపారు. తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం(హెచ్-74) ఐఎఫ్‌టటియు అను బంధం గ్రేటర్ హైదరాబాధ్ ప్రథమ మహాసభ విద్యానగర్‌లో మార్క్స్ భవనంలో భవన నిర్మాణ సంఘం నాయకులు నల్ల న్న, రాందాసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎల్.పద్మ, హన్మేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి లేక పట్టణాలకు కార్మికులకు వలస వస్తే కనీసం పట్టిం చుకోవడం లేదన్నారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు



కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్, మహ్మద్ అస్లాం తదితరులు

చార్మినార్, నవంబరు 1 ప్రభాతవార్త : పాతబస్తీలో మంగళవారం జరిగిన భారత్ జోడో యాత్రలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి చార్మినార్, బహదూర్‌పుర, చాంద్రాయణగట్ట, యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పెద్ద ఎత్తున స్వాగతం పలి కారు. కాంగ్రెస్ నాయకులు పాతనగరంలో భారత్ జోడో యాత్రకు సబంధించిన ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. భారత్ జోడోయాత్ర విజయవంతం కావటంతో కాంగ్రెస్ నాయకులలో నూతన ఉత్సాహం కనిపించింది. పాతనగరం మూసాబౌలి వద్ద టిపిసిసి కార్యదర్శి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ వేధిక ఏర్పాటు చేసి రాహుల్ గాంధీకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అస్లాంతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పురానాపూల్, చార్మినార్, మదీనా, మూసాబౌలి, కసారట్ట, అఫ్జల్‌గంజ్ ప్రధాన రహదారులలో కాంగ్రెస్ నాయకులు స్వాగత ప్లెక్సీలను ఏర్నాటు చేశారు. చార్మినార్ వద్ద జరిగిన కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్ ఏఐసీసీ అగ్రనేత్ రాహుల్ గాంధీని సన్మానించారు. చార్మినార్ నియోజకవర్గంలో జరిగిన భారత్ జోడో యాత్రలో పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్ పి.రాహుల్, ఎస్.పి.క్రాంతి కుమార్, కె.ప్రభాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజు యాదవ్, మూసా కాశిం, సయ్యద్ ఇక్బాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో ఈటల రాజేందర్‌పై భౌతిక దాడులకు పాల్పడితే భయపడేది లేదు

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రకాష్ ముదిరాజ్**

హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త : మునుగోడులో ఈటల రాజేందర్‌పై టిఆర్‌ఎస్ చేసిన దాడితో బిసిలకు ఆపార్టీ శత్రువేనని మరోసారి రుజువైందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. టిఆర్‌ఎస్ పార్టీలో ఉండగా ఈటలను లేని ఆరోపణలు చేసి గెంటేశారని, ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో దూకుడు చూపుతున్నారని భౌతిక దాడులకు దిగారని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. హింస ద్వారా ఎన్నికల్లో గెలవాలని అనుకోవడం మూర్ఖత్వమే అన్నారు. ప్రజాభిమానంతో, మంచి పనులతో మాత్రమే ఎన్నికల్లో గెలవాలన్నారు. టిఆర్‌ఎస్ పార్టీ ఈటలను వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకొని దాడికి దిగిందన్నారు. బిసి కులాలకు చెందిన వారు ఎదుగుతుంటే సహించలేని గుణం ఆపార్టీ నాయకత్వంలో ఉన్నట్లు అర్థమవుతోందన్నారు. ఓటమి భయంతో భౌతిక దాడులకు పాల్పడితే తమది భయపడే జాతి కాదన్నారు. తెలంగాణ ద్రోహుల్లారా ఖబర్ధార్..మేము తలుచుకుంటే మీరు ఒక్క అడుగు ముందుకు వేయలేరని హెచ్చరించారు. ఈటల మీద దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి, టిఆర్‌ఎస్ గుండాలపై, ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే, ముదిరాజ్‌ల ఆగ్రహానికి ముఖ్యమంత్రి కెసిఆర్ గురికాక తప్పదని హెచ్చరించారు.

## అంబేద్కర్ భవన సముదాయానికి రోడ్డువేయాలి

కుత్బుల్లాపూర్, నవంబరు 1 ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాబూ జగ్జీవన్‌రామ్ భవన సముదాయానికి తక్షణం రోడ్డు పనులను మంజూరీ చేస్తున్నట్లు గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ ప్రశాంతి ప్రకటించారు. మంగళవారం ఆమె సూరారంలోని అంబేద్కర్ భవనాన్ని దళితసంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ రమాభాయ్ అంబేద్కర్ మహిళా భవన సముదాయం చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయి ఉన్నవిషాన్ని ఉపకమిషనర్ దృష్టికి తీసుకురాగా తక్షణం పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడతామని ఆమె హామీఇచ్చారు. మహిళలకు టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలను వెంటనే ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ ఇంజనీరు శిరీష, దళితసంఘాల ఐక్యవేదిక చైర్మెన్ బేకు ఆనంద్‌బాబు, ఆల్‌ఇండియా దళితసేన అధ్యక్షులు అవిజె జేమ్స్, బూదాల విజయ బాస్కర్‌రావు, కాటం దేవయ్య, సిలువేరు శ్రీనివాస్, రాసమల్ల యాదగిరి, ఎం.బాలయ్య, సాంభ, మహేశ్, రాణి, చిన్నమ్మ, మల్లేశ్వరీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా



2వ వార్డులో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. బిజెపి బస్తీబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కంటోన్మెంట్ 2వ వార్డులోని సిబిఎన్ నగర్, ఇందిరమ్మ నగర్ 105 గల్లీ, చర్చి గల్లీ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో డ్రైనేజీ సమస్య అస్తవ్యస్థంగా ఉందని, తాగునీటిలో మురుగునీరు కలుషితం అవుతున్నాయని, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో 2వ వార్డు బిజెపి అధ్యక్షుడు ఎం.అశోక్, బిజెపి నాయకులు శ్రీహరి రెడ్డి, శ్యామ్, జయ్ యాదవ్, లక్ష్మణ్, మమత, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం విద్యార్థి దశ నుంచే అవగాహన అవసరం

నాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త: అవినీతి రహిత సమాజం కోసం విద్యార్థి దశనుంచి అవినీతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాజేశ్ శ్రీవాత్సవ్ పేర్కొన్నారు. మంగళవారం నాచారంలోని సెయింట్ పాయిస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆల్ పంజా, ప్రిన్సిపాల్ వెలంగిని, ఎం.బి.ఏ.కళాశాల ప్రిన్సిపాల్ సుష్మ, ప్రొఫెసర్ పార్థసారథి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుహాసిని పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ చొరవతో రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం : ముద్దగౌని



సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**వనస్థలిపురం, నవంబర్ 1 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ నియోజకవర్గం గత కొన్ని సంవత్సరాలుగా పలు ప్రాంతాల్లో ఉన్న రిజిస్ట్రేషన్ల సమస్య సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ కృషితో రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారమైందని ఎల్‌బినగర్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్, సామ రమణారెడ్డిలు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం అవడంతో బిఎన్‌రెడ్డినగర్‌లోని రామ్మోహన్‌గౌడ్ నివాసంలో నాయకులు, కాలనీవాసులతో కలిసి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్‌లోని పలు కాలనీలలో రిజిస్ట్రేషన్ల సమస్య గురించి 2009 నుండి కృషి చేస్తున్నామని, 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినపుడు అప్పటి మంత్రులు, ఉన్నతాధికారులకు సమస్యను వివరించడం జరిగిందని, 2016, 2018 ఎన్నికలలో సైతం సమస్య పరిష్కారానికి సంబంధిత మంత్రులకు విన్నవించడం జరిగిందన్నారు. ఏ ఒక్క వ్యక్తి కృషితోనో సమస్య పరిష్కారం కాలేదని అప్పటి కార్పొరేటర్లు సమస్యకోసం పోరాటం చేయడంతో ప్రజల విన్నపాలు తెలుసుకున్న తర్వాత సిఎం కెసిఆర్ ఆదేశాలమేరకు మంత్రి కెటిఆర్ సమస్యను పరిష్కరించారని అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజేందర్‌రెడ్డి, వెంకయ్య, మహబూబ్ అలీ, ప్రశాంత్‌గౌడ్, సరస్వతి, పద్మానాయిా, పద్మ, స్వప్న, కిషన్‌గౌడ్, జగన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలి: ఇబ్రాం శేఖర్



విజేతలకు యు కె విన్ పుస్తకాలను అందజేస్తున్న ఇబ్రాం శేఖర్

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** విద్యార్థులు తమ మాతృ భాషతో పాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీమేయర్ ఇబ్రాం శేఖర్ పిలుపునిచ్చారు. బాలాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు నిర్వహించిన ఇంగ్లీష్ వకాబ్యులరీ పోటీల్లో విజేతలైన తొమ్మిదవ తరగతి విద్యార్థులైన చరణ్ (ప్రథమ), రష్మిత (ద్వితీయ), ఆనంద్ (తృతీయ)లను శేఖర్ అభినందించి వారితో పాటు మొత్తం 20మందికి యు కె విన్ విజ్ఞానపుస్తకాలను ప్రోత్సాహకబహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భాషా ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పట్టు సాధిస్తే లక్ష్యాలకు చేరువవుతారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో టిఆర్ఎస్, బిజెపి నాయకుల చేరిక

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌కు సంబంధించిన డివిజన్లకు చెందిన టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు సంబంధించిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్‌లో చేరారు. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డిల సమక్షంలో గ్రామంలోని 15, 16, 17 డివిజన్లకు చెందిన పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి మేయర్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, నాయకులు ఎర్ర జైహింద్‌కుమార్, రాళ్ళగూడెం శ్రీనివాస్ రెడ్డి, కళ్ళెం మల్లారెడ్డి, బాల్‌నింగని జంగయ్య, పన్నాల రాజేందర్‌రెడ్డి, కప్పాటి అంజయ్య, ఉమేష్, నీరుడు శ్రీరా ములు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్యుప్రెషర్ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్‌బినగర్, నవంబరు 1 ప్రభాతవార్త :** ఆక్యుప్రెషర్ ద్వారా ఆరోగ్యసమస్యలు పరిష్కారం అవుతాయని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మారుతినగర్ రామభక్త సమాజంలో థెరపీ 5రోజుల ఆక్యుప్రెషర్, మాగ్నెటిక్ సుజోక్ థెరపీ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయగా కార్పొరేటర్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి మందులు, గోళీలు, సూదులు లేకుండా శరీరంలోని రక్తప్రసరణ, మానసిక ఒత్తిడి, ఇతర ఆరోగ్య సమస్యలకు ఆక్యుప్రెషర్ ద్వారా సులభంగా పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ శిబిరం ఐదు రోజులపాటు నిర్వహిస్తారని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దుద్దు సుబ్రమణ్యం, మంచి రాజేశ్, కొత్త తిరుమల్, గట్టు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ప్రోత్సహిస్తాం : కరెడ్ల శ్రీనివాసరావు



శ్రీనివాసరావును సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

**మలక్‌పేట, నవంబర్ 1 ప్రభాతవార్త :** బ్యాడ్మింటన్ క్రీడాకారులకు అన్నివిధాలుగా అండగా నిలిచి ప్రోత్సహిస్తామని రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరెడ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు శ్రీనివాసరావు రంగారెడ్డిజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవడంతో అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాడి మ్రంటన్ క్రీడపై ఆసక్తి ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ అందించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఛైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు దేవిడి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు అనిల్ జాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శివాభిషేకాలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసరావు తదితరులు

**ఎల్‌బినగర్, నవంబరు 1 ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో శ్రీ సూర్య రామాలయం ప్రాంగణములో శివునికి పంచామృతాలతో ఏక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతునికి అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించార. వేదపండితులు ఫణిశర్మ వేదమంత్రాలతో శివ అభిషేకాలు, అర్చనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రామాచార్యులు, వక్కలంక శ్రీనివాస్‌రావు, జనర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిస్వామీ, వన్నడి శ్రీనివాస్, ఆకారపు కృష్ణా, ప్రశాంతి, రమా, వాణీ, లక్ష్మీ, నిత్య, శిరీష, లక్ష్మీ పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా సహస్రార్జున జయంతి



సహస్రార్జున చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్వామినారాయణ్ తదితరులు

**ఎల్‌బినగర్, నవంబరు 1 ప్రభాతవార్త :** శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ పట్కర్ (ఖత్రి)సమాజ్ ఎల్బీనగర్ విభాగం ఆధ్వర్యంలో సహస్రర్జున జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎస్పీ స్వామినారాయణ్‌పవార్ హాజరై సహస్రార్జున చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆదర్శప్రాయుడైన సహస్రార్జున జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జమన్‌జ్యోతిరమేష్, ఉపాధ్యక్షుడు వి.మోహన్‌జిత్రి, కార్యదర్శి పూజారి సురేందర్, జాయింట్‌సెక్రెటరీ జ్యోతిరాజు, కోశాధికారి బందనపల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్‌గూడ చెరువులో గుర్రపు డెక్క తొలగింపు : కార్పొరేటర్ శ్రావణ్..



గుర్రపు డెక్క తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్

**నేరేడ్‌మెట్, నవంబర్ 1 ప్రభాతవార్త:** 140 డివిజన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సఫిల్‌గూడ చెరువులో గుర్రపు డెక్క తొలంగిపును ఆయన సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. గుర్రపు డెక్క ఎక్కువ అవ్వడం వల్ల దోమలు వృద్ది చెంది స్థానికులు పలు రోగాల బారినపడడం జరుగుతుందన్నారు. అనంతరం విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో డాగ్ ఫీడర్లు కుక్కలను పట్టుకోవద్దని చెప్పడంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెటినరీ డాక్టర్ సరీత కాలనీ వాసులతో కలసి ఆపరేషన్ కానీ కుక్కలను చూడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సత్య గురుదేవ్, దుర్గప్రసాద్, శారద, నాగరాజు, మహేందర్, సాయి, అభిరామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలి : వినయ్‌పటేల్



రాహుల్‌తో కలిసి నడుస్తున్న వినయ్‌పటేల్

**వనస్థలిపురం, నవంబర్ 1 ప్రభాతవార్త :** భారత్ జోడో యాత్ర సందర్భంగా రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి ఐనాల వినయ్ పటేల్ రాహుల్‌గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్‌పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోమక్తల్ నియోజకవర్గంనుండి ప్రారంభమైన భారత్ జోడో యాత్రలో ఎన్ ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణాలో 375 కిలో మీటర్లు 14 రోజులు కామారెడ్డి వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో రాహుల్ పాదయాత్రలో పాల్గొని విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగింద న్నారు. రాబోయే రోజుల్లో యువకులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరామని ఆయన తెలిపారు.

# నేడు సరూర్‌నగర్ స్టేడియంలో మన నగరం కార్యక్రమం రిజిస్ట్రేషన్ సమస్యకు చెక్ హాజరు కానున్న మంత్రి కేటీఆర్

**ఎల్‌బినగర్, నవంబరు 1 ప్రభాతవార్త :** మహానగరం కార్యక్రమంలో కార్యక్రమాన్ని బుధవారం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ హాజరుకానున్నారు. మంత్రి కేటీఆర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కార్యక్రమానికి హాజరు కానుండడంతో సరూర్‌నగర్, హయత్‌నగర్ ఉపకమిషనర్‌లు హరికృష్ణయ్య, మారుతిదివాకర్‌లు సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ వున్న రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే, ఛైర్మెన్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి రెండు సంవత్సరాల క్రితం హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ మేరకు రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరించే విషయంలో ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటిశాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. రిజిస్ట్రేషన్ సమస్యకు సంబంధించి సమావేశాలుకూడా ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు బుధవారం ఐటీశాఖ మంత్రి కేటీఆర్ రిజిస్ట్రేషన్ సమస్యకు చెక్ పెడుతూ సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో ప్రకటన చేయనున్నారు. బుధవారం సాయంత్రం 4గంటలకు సరూర్‌నగర్ స్టేడియం మైదానంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాను నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే కార్యక్రమం గురించి మంత్రి కేటీఆర్ స్వయంగా ప్రకటిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

## రాహుల్ భారత్ జోడో యాత్రకు తరలిన బడంగ్‌పేట్ నాయకులు



భారత్ జోడో యాత్రలో పారిజాత నర్సింహారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు యాత్రకు తరలివెళ్ళి రాహుల్ గాంధీకి స్వాగతం పలికి ఆయనతో కలిసి పాదయాత్ర చేశారు. భారత్ జోడో యాత్రలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి, నాయకులు నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కలలను విద్యార్థులు నిజం చేయాలి: తీగల కృష్ణారెడ్డి



ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తీగల కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు కోరుకున్నట్లుగా విద్యార్థులు చక్కగా విద్యాభ్యాసం చేసి జీవితంలో స్థిరపడాలని టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తున్నారనీ అయితే వారి ఆశలను, ఆశయాలను వమ్ము చేయవద్దని సూచించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. ప్రతిభ గల విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్లు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డమీది లక్ష్మీనర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్ డివి రవిశంకర్, మురళీమోహన కృష్ణ, హెచ్ఓడిలు, వైస్ ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు తరలిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నేతలు



ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారత్ జోడో యాత్రకు తరలివెళుతున్న కాంగ్రెస్ నేతలు పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, నవంబరు 1 ప్రభాతవార్త :** నగరంలోని ప్రవేశపెట్టిన భారత్ జోడో యాత్రకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ర్యాలీగా తరలివెళ్లారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మంద ముళ్ళ పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి ప్రతినిధులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మేకల శివారెడ్డి, ఎం.డి.తౌఫిక్, సీనియర్ కాంగ్రెస్ నేతలు బోరంపేట కృష్ణ, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొంపల్లి బాలరాజు, బాకారం లక్ష్మణ్, కాలేరు జైనవీన్, బూర్గుల రమేష్‌గౌడ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అకారపు అరుణ్‌కుమార్, షేక్ మదర్‌వలీ, మురళీ, పల్లె రమేష్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, బూర్గుల రమేష్‌గౌడ్, సుశీల, రమేష్, అమరేశ్వరి, మహేష్ తదితరులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీకి తిరిగి పూర్వవైభవం రావడం ఖాయమన్నారు. ఏ బ్లాక్ పరిధిలోని ఐదు డివిజన్ల నుంచి నెక్లెస్‌రోడ్‌లో జరిగే సభకు తరలివెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు లుకాస్, సల్ల ప్రభాకర్‌రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, సుంకు శేఖర్‌రెడ్డి, లింగం పల్లి రామకృష్ణ, రాజు, మంద మురళీకృష్ణారెడ్డి, అలీమ్, సుధాకర్, సందీప్, భాస్కర్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ల సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గంలో ఎన్నోసంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట, హస్తినాపురం డివిజన్లకు చెందిన వివిధ కాలనీ వాసులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బుధవారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారానికి సబంధించిన వివరాలను మంత్రి కెటిఆర్ వెల్లడిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల రఘుమారెడ్డి, ముడుపు రాజిరెడ్డి, కొత్తపేట ప్రభాకర్, అంజిరెడ్డి, రాము, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం విద్యార్థి దశ నుంచే అవగాహన అవసరం : రాజేశ్ శ్రీ వాత్సవ్



పవర్ గ్రిడ్ విలిలెన్స్ వారోత్సవాల్లో రాజేశ్ శ్రీవాత్సవ్ తదితరులు

**నాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త:** అవినీతి రహిత సమాజం కోసం విద్యార్థి దశనుంచి అవినీతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాజేశ్ శ్రీవాత్సవ్ పేర్కొన్నారు. మంగళవారం నాచారంలోని సెయింట్ పాయిస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ గ్రిడ్ కార్పోరేషన్ విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అవినీతి రహిత భారత దేశం విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 20 కళాశాలల నుంచి 300కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసపత్రాలను అందజేశారు. అవినీతిపై యువతోనే అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆల్ పంజా, ప్రిన్సిపాల్ వెలంగిని, ఎం.బి.ఏ.కళాశాల ప్రిన్సిపాల్ సుష్మ, ప్రొఫెసర్ పార్థసారథి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి



భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీతో కలిసి పాదయాత్ర చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, నవంబరు 1 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి పలువురు పార్టీ నేతలతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీతో కలిసి పాల్గొనడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని, ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం నగరంలో నిర్వహించిన రాహుల్‌గాంధీ యాత్రకు హబ్సిగూడ నుంచి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## దోపిడిలకు పాల్పడిన ఇద్దరు యువకుల అరెస్ట్

**ఉప్పల్, నవంబరు 1 ప్రభాతవార్త :** రోడ్డు దాటుతున్న వ్యక్తి నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు సెల్‌ఫోన్ లాక్కుని పరారైన కావడంతో ఉప్పల్ పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాగోల్ బండ్లగూడకు చెందిన ఆకుల చంద్రశేఖర్, తన సోదరుడు లింగస్వామితో కలిసి గత నెల 29న రాత్రి 12 గంటల సమయంలో ఉప్పల్ నుంచి నాగోల్ వైపు డివైడర్ పక్కన కాలినడకన వెళుతుండగా మాస్టర్ చెఫ్ హోటల్ ఎదురుగా రోడ్డు దాటుతుండగా ఇద్దరు వ్యక్తులు నాగోల్ రూట్ నుంచి ఫ్యాషన్ ప్రో వాహనంలో వచ్చి చంద్రశేఖర్ చేతిలో నుంచి సెల్‌ఫోన్ బలవంతంగా లాక్కొని రోడ్డుపైకి నెట్టివేసి పరారైనట్లు తెలిపారు. దీంతో అతనిని తలలకు గాయాలు కాగా స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఉప్పల్ ఐటి మొబైల్ పోలీసులు వెళ్లి చూడగా నిందితులు తాము దోచుకున్న సెల్‌పోన్‌తో అక్కడి నుంచి పరారీ అవుతుండగా, పోలీసులు నిందితుడి వాహనాన్ని వెంబడించి వాహనం నెంబర్ గుర్తించి ఉన్నతాధికులకు సమాచారం అందించారు. దీంతో క్రైమ్ టీమ్ పోలీసులు నిందితులను పట్టుకుని వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు మెట్టుగూడకు చెందిన సూర్య ఆరోక్యరాజ్ 27, అదే ప్రాంతానికి చెందిన ఆంది ఆశ్విన్ 19లను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గతంలో వీరిపై బేగంపేట, చిలకలగూడ, మార్కెట్, తుకారాంగేట్, మహంకాళి, ముషిరాబాద్, హుమాయున్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్ జోడో యాత్రకు ప్రజల బ్రహ్మరథం : చిలుక మధుసూధన్‌రెడ్డి



రాహుల్‌ను కలిసిన చిలుక మధుసూధన్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణాలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీని మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి చిలుక మధుసూధన్ రెడ్డి కలిశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీని కలిసిన మధుసూధన్‌రెడ్డి ఆయనకు జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. దేశ చరిత్రలోనే నరేంద్రమోడి అత్యంత విఫలుడైన ప్రధానిగా చరిత్రలో మిగిలి పోతారని అన్నారు. భారత్ జోడో యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## లిఫ్ట్ మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి : ఎమ్మెల్యే బలాల



చంచల్‌గూడలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, నవంబర్ 1 ప్రభాతవార్త :** చావుని డివిజన్ చంచల్‌గూడ పిల్లి గుడిసెలు ప్రాంతంలోని డబల్‌బెడ్ రూం ఇళ్లసముదాయాన్ని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల సందర్శించి పరిశీలించారు. లిఫ్ట్‌లు సరిగా పని చేయడంలేదని, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, త్రాగునీరు అందుబాటులో లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి వెంటనే లిఫ్ట్ మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను అదేశించారు. అదే విధంగా స్థానిక ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహెర్, మస్తాన్, మన్సూర్, ఘని, యూసుఫ్, సర్దార్, పిల్లి ప్రసాద్, పిల్లి యాదగిరి, మంద దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయం



మునుగోడు ప్రచారంలో పాల్గొన్న బచ్చిగళ్ల రమేష్ తదితరులు

**తుర్కయాంజాల్, నవంబర్ 1 ప్రభాతవార్త :** మునుగోడు ఉపఎన్నిక భాగంగా మర్రిగూడ మండలం అజిల్లాపూర్ గ్రామం నుండి బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిచడం జరిగింది. బైక్ ర్యాలీనీ బీజేపీ ఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషాతో కలిసి మెదక్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బచిగళ్ల రమేష్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కెసిఆర్ ఉప ఎన్నికలు వస్తేనే హామీల వర్షం కురిపిస్తూ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పుతూ మోసం చేస్తున్నారని వారిని నమ్మవద్దన్నారు. బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చానాయకులు గడ్డం వెంకటేష్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు గుండె నాగార్జునబాబు, బి.జె.వై.యం ఉపాధ్యక్షుడు క్యారగారి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గోఖలేనగర్‌లో డ్రైనేజీ పనులు : కార్పొరేటర్ చేతన



గోఖలేనగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

**ఉప్పల్, నవంబరు 1 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని గోఖలేనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గోఖలేనగర్‌లో పురాతన డ్రైనేజీ స్థానంలో కొత్తగా డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇబ్బందులు రావడంతో స్పందించి ప్రత్యేకంగా పనులు చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పనులవిషయంలో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ కీర్తిశ్రీ, జలమండలి ఎఇ రవీందర్, అంజనేయులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.